

# యేసు నామము ఎంత గొప్పది?

యేసుక్రీస్తు నామము పైనుండి అనుగ్రహించబడిన నామము. ఆ నామములో అపరిమితమైన శక్తి ఉంది. తన ప్రజలను వారి పాపముల నుండి విడిపించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు (మత్తయి 1:21). ఆ నామములో మనిషికి రక్షణ ఉంది. యేసుక్రీస్తు ప్రభువు మానవజాతిని రక్షించడానికి ఈ లోకానికి వచ్చారు.

మరి ఎవనివలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము (అ.కా 4:12). రక్షణ అనునది మనుష్యులు చేసే పుణ్యకార్యాల ద్వారా వచ్చేది కాదు.

నీ నామము నీ భక్తుల దృష్టికి ఉత్తమమైనది (కీర్తన 52:9). ప్రపంచంలో కొన్ని పేర్లను పలుకడానికి కొంతమంది ఇష్టపడరు. యేసుక్రీస్తు నామము ప్రతి ఒక్కరూ ఉచ్చరించదగిన శ్రేష్టమైన నామము. సకల రుగ్మతల నుండి, దురాత్మ శక్తుల నుండి విడిపించే నామము.

యేసు నామములో ఉన్న శక్తిని జీవితంలో రుచిచూచి ఆ నామమును పలకండి. అన్ని నామముల కన్న పైనామమైన ఆ దివ్యనామాన్ని హృదయంలో విశ్వసించి నోటితో పలికినప్పుడు విశిష్టమైన అద్భుతాలను మనిషి చూడగలడు. పాపశాపముల నుండి విడిపించబడి ఆత్మరక్షణను పొందుకొనండి.

జాన్‌వెస్లీ పరిచర్యలు. ఫోన్: 9000333777, 9000333555